క్లుప్తంగా

గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో అఖిలభారత గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం చాపల అంజయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, గాజుల యాదగిరి, బాలగాని సత్యనారాయణ, క్లెం కృష్ణ, గుండు వెంకటేష్, బత్తిని లింగయ్య, పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రామన్నపేట : రామన్నపేటకు చెందిన కురుమ సంఘం, హమాలీ సంఘాలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కురుమ సంఘం ఉపాధ్యక్షుడు ఈత కుల రాజు, హమాలీ సంఘం నాయులు ఏనుగు నర్సింహ, అంజయ్య, మేట మొగులయ్య, రేగు జంగయ్య, బెడద మల్లయ్య, గోరిగే శ్రీశైలం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, ఎంపీటీసీ గోరిగే నర్సింహ్మ, నాయకులు బండెల రాములు, జడ సంతోష్, లవణం రాము, మీర్జా అస్లాంబేగ్, ఇనాయత్ మన్సూర్ ఆలీ, అన్వర్, అనంతకుమార్ పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ప్రతిభ

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన గొర్ల నరేందర్ కుమార్తె సితార శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన తాండవ కృష్ణ భారతీయ క్లాసికల్ నృత్యోత్సవంలో ప్రతిభ చూపింది. దీంతో సితార బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాదుల ప్రకాష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, బహుమతిని అందుకున్నారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సిరికొండ శివకుమార్‌ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనరసింహ రెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

దాచారం మసీదు ఇమామ్‌గా అష్రఫ్ అలీ

మోత్కూరు : మండలంలోని దాచారం జామా మసీదు ఇమామ్‌గా అష్రఫ్‌అలీని ముస్లిం పెద్ద ఎం.డి.గుంషావళి సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇమామ్‌కు ప్రతి నెలా ప్రభుత్వం నుంచి వచ్చే రూ.10 వేల గౌరవ వేతనం ఇప్పించేందుకు కృషి చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఎస్.కె.లతీఫ్, కోశాధికారి ఎస్.కె.హుస్సేన్, ఆరిఫ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

అడ్డగూడూరు : సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నపడిశాల, జానకిపురం గ్రామాల్లో నిర్వహించిన బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్‌ని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్‌లు కొప్పుల సోమిరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన వట్టిపల్లి శివకుమార్ ఇటీవల ఆర్మీలో ఉద్యోగం సంపాదించాడు. శిక్షణ పూర్తి చేసుకొని శుక్రవారం ఆర్మీలో చేరడానికి జార్ఖండ్‌కు వెళ్తున్న సందర్భంగా సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు శివకుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాసుల సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి మాధవరెడ్డి, ఉడుతల బస్వయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి : పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం వైఎస్సార్ గార్డెన్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, కరస్పాండెంట్ ప్రవీణ్, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఎక్కడి మురుగు అక్కడే..



బొడ్రాయి నుంచి దూదివెంకటాపురం వెళ్లే మార్గంలో డ్రెయినేజీలో నిలిచిన మురుగు



ప్రధాన రోడ్డులో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాల్వ

- రఘునాథపురంలో అధ్వానంగా డ్రెయినేజీ వ్యవస్థ
- వర్షం కురిస్తే ఇళ్లలోకే వస్తున్న నీరు
- మురుగు కాల్వలు నిర్మించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

రాజాపేట : రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రోడ్లపైనే మురుగునీరు పారుతుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక వర్షం కురిస్తే ప్రజల బాధలు వర్ణనాతీతం. గ్రామంలో 3090 వరకు ఓటర్లు, 5వేలకు పైగా జనాభా, 12వార్డులు ఉన్నాయి. గ్రామ జనాభా ప్రకారం నిధులు కేటాయిస్తున్నా నేటికీ మురుగుకాల్వలు నిర్మించకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు వెంట, మెడికల్‌షాపు ఎదురు కాలనీ, సైజింగ్ కాలనీ, దూదివెంకటాపురం వెళ్లే రోడ్డు మురుగుకాల్వ నిర్మాణాలు లేక నీరు రోడ్లపై నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది.

ప్రధాన రోడ్డు నిర్మాణంతో..

మూడేళ్ల క్రితం రఘునాథపురం నుంచి ఆలేరు వరకు 10.6 కిలోమీటర్ల మేర సెంట్రల్ రోడ్డు ఫండ్ నిధులు రూ.14 కోట్లతో డబుల్ రోడ్డు పనులు చేపట్టారు. రోడ్డు వెడల్పులో భాగంగా గ్రామంలో 1.6 కిలోమీటర్ల మేర 14ఇంచుల ఎత్తుతో సీసీరోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు కాల్వలను తొలగించారు. దీంతో గుడి, బడి లోతట్టుగా మారడంతో వర్షం కురిస్తే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాల్వ నిర్మాణం కోసం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 55లక్షలు మంజూరు చేయించారు. అయితే, ఈ నిధులను సర్పంచ్, పాలక వర్గం కలిసి సీసీ రోడ్ల నిర్మాణానికి మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి.

మురుగు కాల్వ నిర్మాణం అస్తవ్యస్తంగా మారింది



గ్రామంలో డబుల్ రోడ్డు ఏర్పాటు చేసినప్పటి నుంచి డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగుకాల్వల్లో నీరు నిలిచి రోడ్లపై పారుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలి.

– బోగ పాండు రంగం, రఘునాథపురం

ఎన్నికల తర్వాత పనులు చేపడతాం

గ్రామంలో డబుల్ రోడ్డు నిర్మాణంతోపాటు మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే ప్రజలకు ఇబ్బంది ఉండేది కాదు. బొడ్రాయి నుంచి దూదివెంకటాపురం వెళ్లే దారిలో మురుగుకాల్వ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఎన్నికల అనంతరం పనులు చేపడతాం.

– పాశికంటి పవన్, పంచాయతీ కార్యదర్శి, రఘునాథపురం

ప్రజలంతా బీఆర్ఎస్ వైపే : ఎమ్మెల్యే పైళ్ల



బీబీనగర్ : ముక్తా అనంతారంలో వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్: ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బీబీనగర్ మండలంలోని ముక్తా అనంతారంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాలు అభివృద్ధి నోచుకోలేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ప్రభాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

బీబీనగర్‌లోని రెండవ రోజు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆమె వెంట జెడ్పీటీసీ ప్రణీత, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు లావణ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి : పట్టణంలోని గల అర్బన్‌కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, గంజ్ మార్కెట్ ఏరియాలో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె మన్వితారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు కడారి ఉమాదేవి వినోద్, చెన్న స్వాతిమహేష్, గోమారి సుధాకర్‌రెడ్డి, ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాల్లో పైళ్ల వనిత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనిత పాల్గొన్నారు. స్థానిక మహిళలతో కలిసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకరి రేణుకనర్సింగ్‌రావు, ఎంపీటీసీ శంకరమ్మకిష్టయ్య, ఉపసర్పంచ్ వట్టిపల్లి హంస బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, ఐతరాజు భిక్షపతి, లక్ష్మణ్, శశాంక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గంధమల్ల, ఇంద్రనగర్, వీరారెడ్డిపల్లి, ఎన్‌జీ బండల్, కోనాపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి, వెంకటాపూర్, మల్కాపూర్, బీల్యానాయక్ తండాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్ బాబునాయక్, మహిళా శాఖ మండల అధ్యక్షురాలు చైతన్యమహేందర్‌రెడ్డి, రా జారాంనాయక్, వినోద్ నాయక్, బాలుయాద వ్, పట్టునాయక్, వెంకటేశ్‌గౌడ్, రఘు, అసద్‌బేగ్, ఓంకార్‌గౌడ్, వెంకటేశ్, పవన్‌రాజు, రాజిరెడ్డి, సురేందర్‌నాయక్, రాములునాయక్, కిష్టయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ సంగు భూపతి, ముదిగొండ శ్రీకాంత్, ఎర్రగొల్ల పాండుతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎజాజ్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నీలం పద్మ, కూళ్ల నర్సింహులు, వెంకటస్వామి, లోకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలతో అధికారం ఖాయం



పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి

రామన్నపేట: ఆరు గ్యారంటీ స్కీంలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షుడు ఆడెపు సంజీవరెడ్డి అన్నారు. రామన్నపేటలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. అనంతరం వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పల్లివాడ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి, గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల సురేందర్‌రెడ్డి, నర్రా నర్సింహ, రామిని రమేష్, తూడి మురళిధర్, నకిరేకంటి రవి, బోడ్డు శంకరయ్య, మల్లయ్య, ఆవనగంటి మహేష్, వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రవిచంద్ర, రమేష్, ప్రభాకర్, శేఖర్, వెంకటరాజు, లింగారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



మోటకొండూరు : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోటకొండూర్: సీఎం కేసీఆర్ పథకాలే ఆచరణాత్మకమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎగ్గిడి కృష్ణ, బొలగాని నాగమణి, సంజీవరెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరిపడిగలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ తాంద్ర అమరావతి పాల్గొని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం.డీ ఖలీల్, నాయకులు మద్దుల బాల్‌రెడ్డి, ఎలిపెద్ది వెంకట్‌రెడ్డి, అట్ల రంజిత్‌రెడ్డి, పంగ జనార్దన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మూగల శ్రీనివాస్, గిరికత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు, కాచారం గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం ఆ పార్టీ నాయకులు చేపట్టారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మచ్చ లక్ష్మీనారాయణ, కాచారం సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి,ముత్యాలు, మల్లేష్, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు

మోటకొండూర్: మండలంలోని ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాల ఎదుట మహిళా ఉద్యోగులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, వైద్యులు విజయ్, మోసెస్ రాజు, ప్రవీణ్, యాకయ్య, ధనమ్మ, అలివేలు, స్వాతి పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి

మోత్కూరు : గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.రమేష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ బూత్ ఇన్‌చార్జ్‌లతో, పాలడుగు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, దాసరి తిరుమలేష్, శ్రీను, కోమటి మత్స్యగిరి, స్వామి, జంగ సతీష్, నర్సయ్య, రమేష్, పాల్గొన్నారు.

21నుంచి 'ఇంటింటికి కాంగ్రెస్'

భువనగిరిటౌన్ : ఈ నెల 21వ తేదీ నుంచి ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు రామాంజనేయులు, ప్రమోద్‌కుమార్, ఈరపాక నర్సింహ, ప్రదీప్ తెలిపారు. శుక్రవారం ఆరు గ్యారంటీ స్కీంలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

పార్టీలకతీతంగా ఆరాధ్య ఫౌండేషన్ సేవలు



మాట్లాడుతున్న తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్

మోత్కూరు : పార్టీలకతీతంగా ఆరాధ్య ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని ఫౌండేషన్ రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీకి తమ ఫౌండేషన్ మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, కె.వెంకటేశ్వర్లు, దబ్బెటి సోంబాబు, జహంగీర్, సోమనర్సింహాచారి, ఎంపీటీసీ లక్ష్మణాచారి, ఆచారి పాల్గొన్నారు.

ఫౌండేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ శుక్రవారం మోత్కూరులో ప్రకటించారు. కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా దబ్బెటి సోంబాబు గౌడ్, అధ్యక్షుడిగా గనగాని నర్సింహ, ఉపాధ్యక్షులుగా రాచకొండ సత్తయ్య, రాజపేట శోభన్, ప్రధాన కార్యదర్శిగా బాల్నె రాజు, కార్యదర్శిగా చిత్తలూరి సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఓర్సు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుంగపట్ల యాకయ్య, అధికార ప్రతినిధిగా సూదగాని పాండు, కోశాధికారిగా అన్నెపర్తి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సూరారం నర్సింహతో పాటు మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

మోత్కూరు మండల కమిటీ ఎన్నిక ..

ఆరాధ్య ఫౌండేషన్ మోత్కూరు మండల అధ్యక్షుడిగా కురిమేటి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా చిలుక రాములు, గౌరవ అధ్యక్షులుగా లెంకల భిక్షపతి, ఉపాధ్యక్షులుగా కొల్లు సైదులు, సూరారం నర్సింహ, కార్యదర్శిగా యాదగిరి, సహాయ కార్యదర్శిగా అజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల మహేష్, అధికార ప్రతినిధిగా వెంకటనర్సు, కోశాధికారిగా ఎం.వాసు, సోషల్ మీడియా కన్వీనర్‌గా గుంటి సతీష్‌ను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాలు

జిల్లా వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం పలు మండపాల వద్ద సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు



సంస్థాన్‌నారాయణపురం : దుబ్బల గ్రామంలో..



భూదాన్‌పోచంపల్లిలో..

గ్రంథావిష్కరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీశివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో శుక్రవారం నరుడికి నారాయణుడు బోధించిన గీతా హృదయోపన్యాసం అనే గ్రంథాన్ని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ ఆవిష్కరించారు. గ్రంథాన్ని రచించిన రాములును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాహితీ వేత్త బడుగు శ్రీరాములు, గజం గురునాథం, భీష్మాచార్య, గోశిక నర్సింహ, రుద్ర యాదగిరి, పూర్ణచందర్, సుజాత, బాలరాజు, భిక్షపతి, రాజు, సావిత్రి వినోద, గోశిక బాలరాజు, జయప్రకాష్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటాపురం, వేములకొండ, ముద్దాపురం, చితాపురం, గోలరాజుపల్లి, గురునాథ్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల పచ్రారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, పాశం సత్తిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, బెలిద నాగేశ్వర్, పసల జ్యోతి, కుందారపు యశోద, ఉలిపే మల్లేశం, బద్దం సంజీవ రెడ్డి, కంకల కిష్టయ్య, కేశిరెడ్డి నీరజ, నరేష్ రెడ్డి, రాములు, రసూల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయం మేరకు పనిచేస్తాం

వలిగొండ : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పనిచేస్తామని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి టికెట్ బీసీలకు ఇవ్వాలని కోరారు. మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో బూత్ స్థాయి ఏజెంట్ల పేర్లు జిల్లా కమిటీకి చేరవేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, పబ్బు శ్రీనివాస్, మునుకుంట్ల అశోక్, పంజాల రమేష్, కుందారపు శివ, వేణు, మైసయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన కో ఆపరేటివ్ బ్యాంకు సేవలు

– సర్వర్ పనిచేయకపోవడమే కారణం

మోత్కూరు : సర్వర్ పని చేయకపోవడంతో మోత్కూరులోని కో ఆపరేటివ్ బ్యాంకు సేవలు శుక్రవారం స్తంభించాయి. రెండు రోజులుగా బ్యాంకులో సర్వర్ పనిచేయక ఖాతాదారులు, వినియోగదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు, ఆత్మకూరు(ఎం) మండలాల పరిధిలోని సింగిల్‌విండోలు ఈ బ్యాంకు పరిధిలోకి వస్తాయి. నాలుగు మండలాల్లోని సొసైటీ పరిధిలోని రైతులు, వినియోగదారులు బ్యాంకులో లావాదేవీలు నిర్వహిస్తారు. సర్వర్ సమస్యతో డబ్బులను తీసుకోలేకపోతున్నామని ఖాతాదారులు, వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ అమరేందర్‌రెడ్డి వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సర్వర్ సమస్య ఉందని బ్యాంకు సిబ్బంది తెలిపారు.

కొనసాగుతున్న తనిఖీలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు కప్రాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. కూరెళ్ల గ్రామానికి చెందిన బచ్చు రాధాకిషన్ నుంచి రూ.1లక్ష 5వేల ను పట్టుకున్నారు. తనిఖీలో ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఎన్నికల కోడ్‌లో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు శుక్రవారం తనిఖీలు చేట్టారు. మండలంలో నుంచి హైదరాబాద్ వైపు ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలను ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సంస్థాన్‌నారాయణపురం : పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఓటరును కలవాలన్నారు. గత ప్రభుత్వాలకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, సుర్వి మల్లేష్, జేజేరెడ్డి, బీమగోని మల్లేష్, అల్మాసిపేట కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్, గుజ్జ గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఈసం పరమేష్, రాచకొండ రాజు, తోకల భిక్షపతి, నల్లకంటి వేణు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, వెంకటేశం, కూసుకుంట్ల సత్తిరెడ్డి, యాదవరెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

రాజాపేట : కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బసంతపురం, నెమిల, బూర్గుపల్లి, పారుపల్లి గ్రామాల్లో ఎన్నిక ప్రచార ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, ఎంపీపీ బాలమణి, మదర్‌డెయిరీ డైరెక్టర్లు వెంకట్‌రాంరెడ్డి, రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ప్రవీన్, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలేష్, జెల్ల భిక్షపతి గౌడ్, బాల నర్సయ్య, కటుకం స్వామి, గౌటె లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, జశ్వంత్, ఉపేందర్, వెంకటేశం, రాజు, కనకరాజు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : మహాత్మాగాంధీ యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన ధనావత్ లతా బీజెడ్‌సీలో 10/10 పాయింట్లు , నక్కల వర్ష 9.84/10, బీకాంలో ఆయోస సుభాని, దినేష్, తమిమ మనాన్‌లు 9.84/10 పాయింట్లు, డాటా సైన్స్‌లో తాడూరి స్వాతి 9.52/10 పాయింట్లు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, అకా డమిక్ కో ఆర్డినేటర్ నవీన్ అభినందించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం

భువనగిరిటౌన్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవాలని శుక్రవారం పట్టణంలోని హాజీ హరమైన్ దర్గాలో ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం 27వ వార్డు కౌన్సిలర్ నాజిమా సలావుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండీ అతీక్, నాయకులు బురాన్, అఫ్రోజ్, అజార్, సమీర్, ఇంతియాజ్, అమీర్, సల్మాన్, ఫయాజ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌తో పాటు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రవి, బొబ్బిళ్ల ధనేష్‌కుమార్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

భువనగిరిటౌన్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు శుక్రవారం బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రవివర్ధన్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్వామి, వేణు, ప్రసాద రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.